బీఆర్ఎస్ నుంచి మున్సిపల్ వైస్‌చైర్మన్ సస్పెండ్

ఎదులాపురం, ఏప్రిల్ 20 : ఆదిలాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ జహీర్ రంజానీని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఒక ప్రకటనలో తెలిపాడు. జహీర్ రంజానీ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున సస్పెండ్ చేశామని పేర్కొన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఉట్నూర్, ఏప్రిల్ 20 : హస్నాపూర్ సబ్ మార్కెట్ యార్డులో ఉట్నూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని ఏవో రాథోడ్ గణేశ్, విస్తరణాధికారి వినయ్ పేర్కొన్నారు. తేమ లేకుండా నాణ్యమైన ప్రమాణాలు పాటించి సబ్ మార్కెట్ యార్డుకు జొన్నలు తీసుకురావాలని కోరారు.

విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి

ఎదులాపురం, ఏప్రిల్ 20 : ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీ కన్వీనర్ బీ రాహుల్ కోరారు. జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి సీతక్కకు జేఏసీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయికుమార్, కుమ్ర అశోక్, ఏఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, ఏఎల్ఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి నవీన్, టీఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు సత్యనారాయణ, సంతోష్, అనసూయ, అశ్విని, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు తబ్రేస్ ఖాన్ ఉన్నారు.

ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం

- యువతి మృతి..యువకుడి పరిస్థితి విషమం

ఎదులాపురం, ఏప్రిల్ 20 : ఆదిలాబాద్ జిల్లాలోరి మండలంలోని పిప్పల్‌ధరి గ్రామానికి చెందిన ఓ ప్రేమ జంట ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో యువతి బోరేకర్ కవిత(19) మృతి చెందగా, యువకుడు భుజంగ్‌రావు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఆదిలాబాద్ రూరల్ ఎస్ఐ సయ్యద్ ముజాహిద్ తెలిపిన వివరాల ప్రకారం..ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పిప్పలధరి గ్రామానికి చెందిన బోరేకర్ కవిత అదే గ్రామానికి చెందిన భుజంగ్‌రావు ప్రేమించుకున్నారు. వీరిద్దరూ గ్రామ సమీపంలో పొలానికి వెళ్లి శనివారం పెళ్లి చేసుకొని అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇది గమనించిన స్థానికులు రాత్రి రిమ్స్ దవాఖానకు తరలిస్తుండగా కవిత మృతి చెందింది. చికిత్స పొందుతున్న భుజంగ్‌రావు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. భుజంగ్‌రావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని ఎస్ఐ తెలిపారు. యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురికి తరలించారు.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION : AT: HYDERABAD
F.A.I.A. 744 of 2023
IN
F.A.No. 305 of 2023

BETWEEN:
The Manager, Make My Trip India Pvt Ltd., .. Petitioner/Appellant
A N D
Sajidullah Khan and another ..Respondents/ Respondents
To,
Shaik Arbaaz S/o. Shaik Akbar, Aged: 26 years, Occ: Business, R/o. Satala Camp, Collector Chowk, Adilabad.
Take notice that the above named Appellant The Manager, Make My Trip India Pvt Ltd., Having it's office at: DLF Building No.5, Tower B, DLF Cyber City, DLF Phase 2, Sector 25, Gurugram, Haryana-122002, filed the above appeal against the orders of the District Consumer Disputes Redressal Commission-Adilabad, in C.C. No.34 of 2022 dated: 28.02.2023, with a delay of (33) DAYS in filing the appeal vide F.A.I.A.No. 744 of 2023 in F.A.No.305 of 2023, before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad. The above delay petition F.A.I.A.No. 744 of 2023 is coming for your appearance on **03.05.2024** and you are arrayed as Respondent No.2 in the above petition. Therefore, you are hereby called upon to appear in person or through an advocate before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad on **03.05.2024 at 10.30 am.,** in the above matter, otherwise the matter will be decided in accordance with law by setting you ex-parte.
Sd/- **P.LAKSHMAN GOUD, KSK Associates,** Delhi, Advocates,Ph: 98488 44177

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఎదులాపురం : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ సభ్యులు



ఎదులాపురం: మాట్లాడుతున్న ఎంపీపీ గండ్రత్ రమేశ్

ఆత్రం సక్కును గెలిపించాలి

- ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

ఎదులాపురం, ఏప్రిల్ 20 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఏఎంసీ చైర్మన్ కుమ్ర లక్ష్మీరాజు అన్నారు. శనివారం ఆదిలాబాద్ రూరల్ మండలం మాలేబోరిగాం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, డీసీసీబీ డైరెక్టర్లు, సొసైటీ సంఘం చైర్మన్, నాయకులు ఆత్రం యాదరావ్, సిడాం లక్ష్మణ్, రాంచందర్, గంగారాం, కుమ్ర మోతీరాం, గణపతి, రాజుపటేల్ పాల్గొన్నారు.

బోథ్ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్, ఏప్రిల్ 20 : మండలంలోని మర్లపల్లి, నిగిని గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నారాయణ రెడ్డి, రుక్మాణ్ సింగ్, సురేందర్ యాదవ్, సుభాష్, బుచ్చన్న, రమణ, సత్యనారాయణ, ఎర్రప్ప, స్వామి పాల్గొన్నారు.

ఎదులాపురం, ఏప్రిల్ 20 : మండలంలోని పిప్పల్దరి, దాయిగూడ, మామిడికోరి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గండ్రత్ రమేశ్, బీఆర్ఎస్ నాయకులు సెవ్వ జగదీశ్, ఆరె నరేశ్, భూమన్న, సుదర్శన్, చంద్రి, బుచ్చన్న, కిష్టయ్య, మధు పాల్గొన్నారు.



జైనథ్: సిర్సన్నలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఏమైంది

జైనథ్, ఏప్రిల్ 20 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ ఏమైందని ఎంపీపీ ఎం గోవర్ధన్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని గూడ, సిర్సన్న, రాంపూర్ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిర్సన్న మాజీ సర్పంచ్ ఊశన్న, గూడ ఎంపీటీసీ రమేశ్, గిమ్మ ఎంపీటీసీ కోల భోజన్న, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలాభివృద్ధికి విరాళం

బోథ్, ఏప్రిల్ 20 : కన్గుట్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలాభివృద్ధికి రూ.15వేల చొప్పున వీడీసీ సభ్యులు శనివారం హెచ్ం పోశెట్టికి విరాళం అందజేశారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు రవి, నారాయణ, శంశోద్ధీన్ పాల్గొన్నారు.

దుబాయిలో గంజాల్ వాసి మృతి

గంగయ్య(ఫైల్)

సోన్, ఏప్రిల్ 20: సోన్ మండలం గంజాల్ గ్రామానికి చెందిన పొలెపు గంగయ్య (43) దుబాయిలో ఈ నెల 12వ తేదీన గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. గంగయ్య మూడు సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం దుబాయికి వెళ్లగా అక్కడి నుంచి స్నేహితులు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతునికి భార్య లక్ష్మి, కుమారుడు వంశీ, కూతురు అనూష ఉన్నారు. అంత్యక్రియలు ఆదివారం నిర్వహిస్తామని తెలిపారు.

మహిళ పై దాడి

ఇచ్చోడ, ఏప్రిల్ 20 : డబ్బులు ఇవ్వమని బేదిరించి మహిళపై దాడి చేసిన ఘటన బోరిగామ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బోరిగామ గ్రామానికి చెందిన శివరాత్రి నర్సమ్మ ఉపాధి హామీ పని చేస్తున్నది. శుక్రవారం రాత్రి 2 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన బొర్ర విజయ్, ఇనాజ్ షేక్ అహ్మద్ ఆమె ఇంటి తలుపు తట్టి డబ్బులు ఇవ్వమని కత్తితో బేదిరించారు. ఆమె ఇవ్వకపోవడంతో గొంతుపై కత్తితో కోయగా స్పృహ తప్పి పడిపోయింది. దీంతో అక్కడి నుంచి దుండగులు పారిపోయారు. గమనించిన అల్లుడు సునీల్ ఆమెను రిమ్స్‌కు తరలించారు. కుటుంబ సభ్యుడు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

నెల రోజులు సాధారణ జైలు శిక్ష

ఎదులాపురం, ఏప్రిల్ 20 : పాత కక్షలతో తలపై రాయితో కొట్టిన కేసులో ఒకరికి నెల రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ పీసీఆర్ కోర్టు న్యాయమూర్తి టీ దుర్గరాణి శనివారం తీర్పు వెలువరిచినట్లు కోర్టు లైజన్ అధికారి గంగాసింగ్ తెలిపారు. 29 మే 2018న బేల మండలం దహెగాంకు చెందిన కొడప నేతాజీ పాత కక్షలతో అదే గ్రామానికి చెందిన మిట్టి సంజయ్ తలపై రాయితో కొట్టాడు. దీంతో బేల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్ఐ సాయన్న కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో 8 మంది సాక్షులను బేల కోర్టు డ్యూటీ ఆఫీసర్ హెడ్‌కానిస్టేబుల్ ప్రభాకర్ ప్రవేశపెట్టారు. పీసీఆర్ కోర్టు ఏపీపీ ఎం నవీన్ సాక్షులను విచారించగా నేరం రుజువైంది. దీంతో నిందితుడు కొడప నేతాజికి నెల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరిచినట్లు లైజన్ అధికారి పేర్కొన్నారు.

14 రోజులు రిమాండ్

భైంసా, ఏప్రిల్ 20 : పట్టణంలోని కోర్బగల్లికి చెందిన సమీ ముల్లాఖాన్ తన ఇంటి లోపల ద్విచక్రవాహనం పెట్టి 16వ తేదీ మంగళవారం రోజు హైదరాబాద్‌కు వెళ్లాడు. తిరిగి 17వ తేదిన సాయంత్రం ఇంటికి రాగా తన ద్విచక్రవాహనం కనబడలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ కెమెరాల్లో పరిశీలించగా ముగ్గురు వ్యక్తులు బైక్‌ను దొంగలించినట్లు గుర్తించారు. వారిని పట్టణ సీఐ రాజారెడ్డి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

తాంసి(భీంపూర్), ఏప్రిల్ 20 : భీంపూర్ మండలం గోముత్రి గ్రామంలో శనివారం రాత్రి విద్యుత్ షాక్‌తో దుర్గాకు చెందిన ఆవు మృతి చెందింది. గ్రామంలోని రాత్రి ఆశన్న ఇంటి సమీపంలో విద్యుత్ స్తంభం వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. ఈ క్రమంలో అవి తాకి ఆవు మృతి చెందింది. మాజీ సర్పంచ్ వేణు ఇచ్చిన సమాచారంతో విద్యుత్, పశు వైద్య సిబ్బంది వచ్చి పంచనామా చేశారు.

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా శంకర్

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 20 : పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా పెంబి మండలం కొత్త చెరువుగూడ పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న బామండ్ల శంకర్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాటకారి సాయన్న, రవి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలు

ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 20: ఖానాపూర్ మండలం బాదనకుర్తి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులతో పాటు ఎన్నికల ప్రత్యేకాధికారులు తనిఖీలు చేపట్టారు. నిర్మల్, జగిత్యాల జిల్లా సరిహద్దులో రహదారి గుండా వెళ్లే వాహనాలను ఆపి తనిఖీ చేశారు. నిబంధనలు దాటి అధిక డబ్బులను రవాణా చేయరాదన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, ఏప్రిల్ 20 : పిప్పల్‌ధరి గ్రామానికి చెందిన ఆత్రం గంగారాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, నేరడిగొండ ఎంపీపీ సజన్, రుక్మాణ్‌సింగ్, సురేందర్, శ్రీధర్, సుభాష్, ఎంపీటీసీ పండరీ, నాయకులు నరేందర్, బుచ్చన్న, రవీందర్, సత్యనారాయణ ఉన్నారు.

బోథ్: కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, ఏప్రిల్ 20 : మండలంలోని చించోలి గ్రామానికి చెందిన ఆత్రం భాస్కర్ తమ్ముడు ఆత్రం రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ ఏలేటి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్రం జంగు, ఎంపీటీసీ అంబేకర్ పండరి, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.



కుభీర్ : పరామర్శిస్తున్న కిరణ్ కుమ్రేవార్, బీఆర్ఎస్ నాయకులు

కుభీర్, ఏప్రిల్ 20 : మండల కేంద్రానికి చెందిన బొప్ప శంకర్ కుమారుడు మిథున్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు కిరణ్ కుమ్రేవార్ పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, నాయకులు పుప్పాల పీరాజీ, దత్తాత్రి, గిరి పోశెట్టి, బాబు, అరవింద్, బొప్ప నాగలింగం, దేవన్న ఉన్నారు.

విద్యుత్ కోతలపై ఆందోళన

సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న వినియోగదారులు

ఖానాపూర్, ఏప్రిల్ 20 : నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో విద్యుత్ కోతలను నిరసిస్తూ ఆయా కాలనీలకు చెందిన 500 మంది శుక్రవారం రాత్రి సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని సర్కారు గొప్పలు చెప్పుకుంటోందని, అసలు కరెంట్ ఎప్పుడు వస్తుందో? ఎప్పుడు పోతుందో? తెలియడం లేదని మూడు గంటలకు పైగా ఆందోళన చేశారు. ఆందోళన చేస్తున్న వారి వద్దకు కాంగ్రెస్ నాయకుడు, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ సత్యం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత షబ్బీర్ పాషాలు వచ్చి ఏస్ఈతో ఫోన్‌లో మాట్లాడారు. రెండు రోజుల నుంచి విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఏఈ, లైన్‌మన్‌లు అందుబాటులో ఉండకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఎస్ఈకి సమస్యను వివరించారు. అర్ధరాత్రి కరెంట్ పునరుద్ధరించడంతో ఆందోళన విరమించారు.

ఆరాధన భావంతో హజ్‌కు వెళ్లాలి

ఎదులాపురం, ఏప్రిల్ 20 : పవిత్రమైన హజ్ యాత్రకు బయలుదేరేటప్పుడు ఆరాధన భావంతో బయలుదేరాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు మౌలానా ముఫ్తీ ఇలియాజ్ అహ్మద్ ఖాసీం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హజ్ యాత్ర సందర్భంగా పూర్తిగా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ సయ్యద్ మజర్ ఖస్మీ, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షాహిద్ అహ్మద్ తవక్కల్, షేక్ హయత్, జావిద్ హుస్సేన్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పనితీరు మార్చుకోండి.. లేదా తప్పుకోండి

తాంసి, ఏప్రిల్ 20 : ఉపాధి హామీ పనుల్లో పనితీరు మార్చుకోవాలని ఏడీఆర్డీవో కుటుంబరావ్ అధికారులపై మండిపడ్డారు. మండలంలో 13 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏడీఆర్డీవో ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు రూ.కోటి 62 లక్షల 49,840 ఖర్చుతో వివిధ రకాల పనులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఉపాధి హామీ పనుల్లో అవకతవకలను వెల్లడించారు. ఈ సందర్భంగా అడిషనల్ పీడీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పలు పనుల్లో తేడాలు కనిపించడంతో నిర్లక్ష్యం వహించిన వారికి పెనాల్టీతోపాటు రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన రాళ్ల కట్టల నిర్మాణం విషయంలో పాలోడిలో రూ.70 వేలకు పైగా అవకతవకలు జరిగినట్లు వివరించారు. లింగూడలో ఆదివారం సైతం కూలీలకు డబ్బులు చెల్లించడం పట్ల అధికారులపై మండిపడ్డారు. కార్యక్రమంలో ఏపీడీ కృష్ణారావ్, ఎస్ఆర్పీ కవిత, ఎస్పీం వేణు, డీఆర్పీ సంతోష్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న జిల్లా విద్యుత్ శాఖాధికారి జయవంత్‌రావ్ చవాన్

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 20: జిల్లాలో ఎండలు తీవ్రమైన నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యుత్ శాఖాధికారి జయవంత్‌రావు చవాన్ అన్నారు. పట్టణంలోని మయూరి ఇన్‌లో శనివారం విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ వినియోగం పెరిగినప్పటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎండలు, గాలుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బంది స్థానికంగానే ఉండాలన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాని కోరారు. విద్యుత్ నియంత్రికలను ఏర్పాటు చేయాలన్నారు. సిబ్బంది విద్యుత్ శాఖ నియమాలు పాటించి నష్టం జరుగకుండా చూడాలన్నారు. సమావేశంలో డీఈ నాగరాజు, అధికారులు రవికుమార్, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి సామాజిక బాధ్యతగా నిర్వర్తించాలి

ఎన్నికైన ఐఎంఏ జిల్లా కార్యవర్గ సభ్యులు

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 20: వైద్య వృత్తిని వ్యాపారంలా కాకుండా సామాజిక బాధ్యతగా నిర్వర్తించాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు పీ కాళిప్రసాద రావు అన్నారు. నిర్మల్‌లోని ఐఎంఏ భవన్‌లో శనివారం ఐఎంఏ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాళిప్రసాదరావు, జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ రవీందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని విలువలతో ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన వైద్యాన్ని రోగులకు అందించాలన్నారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా నూతన అధ్యక్షుడిగా డా.మురళీధర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నిర్మల్ సీనియర్ వైద్యులు అప్పాల చక్రధారి, ప్రధాన కార్యదర్శి ప్రమోద్ చంద్రారెడ్డి, కోశాధికారి డాక్టర్ ముఖేష్, సమాచార ప్రతినిధిగా ఉప్పు కృష్ణం రాజు, మహిళాప్రతినిధిగా డాక్టర్ సరోజ రమణాగౌడ్, ఉపాధ్యక్షులుగా డా.రాకేశ్, డా.చింతపండు రవి, సంయుక్త కార్యదర్శిగా రఘునందన్‌రెడ్డి, డా.సచిన్, డా.రామకృష్ణ, రాములు, సంతోష్, స్వర్ణ, రజని, సురేశ్, రమేశ్, వైద్యులు పాల్గొన్నారు.

సన్మానం

ఉట్నూర్, ఏప్రిల్ 20: ఎస్సీ విభాగంకు ఎంపికైన లింగంపల్లి చంద్రయ్యను శనివారం నాయకులు దూట రాజేశ్వర్ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బిరుదుల లాజర్, పరమేశ్, సులోచన పాల్గొన్నారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 20 : తెలంగాణా రాష్ట్ర గురుకుల సొసైటీ ద్వారా జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆదివారం ఆదిలాబాద్‌లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్ గంగా శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ కేంద్రంలో మొత్తం 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10 నుంచి మద్యాహ్న 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని వివరించారు. పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందు గానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

ఇంద్రవెల్లి అమరవీరులకు నివాళి

మాట్లాడుతున్న ఆదివాసీ నాయకులు

బోథ్, ఏప్రిల్ 20 : సోనాలలోని కుమ్రం భీం విగ్రహం వద్ద శనివారం అమరవీరులకు ఆదివాసీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1981 ఏప్రిల్ 20వ తేదీ మర్చిపోలేని రోజు అన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మెస్రం భూమన్న, సార్‌మేడి తొడసం లక్ష్మణ్, ఉప సార్‌మేడి రాయిసిడాం మిస్రు, ఆత్రం గంగాధర్, కాంగ్రెస్ నాయకులు గాజుల పోతన్న, శంభు, సీతారాం, భీంరావ్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

వినియోగదారుల చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈ కేఎన్ గుట్ట

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 20 : జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో శనివారం నిర్మల్‌లో విద్యుత్ వినియోగాదారుల చలివేంద్రాన్ని ప్రారంభించామని సీఈ కేఎన్ గుట్ట తెలిపారు. జిల్లా కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారి జయవంత్‌రావ్ చవాన్‌తో కలిసి సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు నాగరాజు, శ్రీనివాస్ రావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు కూల్ క్యాన్ల పంపిణీ

డ్రైవర్లకు కూల్ క్యాన్లు పంపిణీ చేస్తున్న అధికారులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 20 : నిర్మల్ ఆర్టీసీ డిపోలో ఎండ తాకిడికి ఉపశమనం పొందేందుకు డ్రైవర్లకు ఐదు లీటర్ల గోనె సంచి క్యాన్లు శనివార